NEWS LINE తెలుగు

ఇది తెలంగాణం

తెలుగు దినపత్రిక

Read share follow
www.newslinetelugu.com
NewsLineTelugu
News-Line-Telangana
NewsLineTelugu
#newslinetelugu

సంపుటి-2, సంచిక - 83, పేజీలు:08 వెల:4/- హైదరాబాద్, సోమవారం, 16.09.2024

# దాడి చేసింది మావోళ్లే..!

## పొయ్యిర్రు ఈపు పలగొట్టి వచ్చిర్రు..!

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి ఘటనపై సీఎం రేవంత్

- మా గాంధీ పోయి చింతపండు చేసిండు!
- సంకనాకనీకి పిలిసినవా.. చూసుకుందామని
- మా జోలికి వస్తే ఊరుకోం..
- ముందే పోలీసులకు చూసుకోమని చెప్పిన
- మహేశ్ గౌడ్ సౌమ్యుడే కానీ వెనక నేనున్నా
- కాబట్టి జాగ్రత్తగా ఉండండ్రి
- ఆగస్టు 15కే ప్రతిరైతుకు రుణమాఫీ చేసినం
- రాజీనామా చేస్తానన్న సన్నాసి ఏడపోయిండు
- భట్టి, నేను పాదయాత్ర చేసి పార్టీని గెలిపించాం
- సంవత్సరంలోనే 65 వేల ఉద్యోగాలిచ్చినం
- కష్టపడి సోనియమ్మ తెలంగాణ తెచ్చింది
- సన్నవడ్లకే రూ.500 బోనస్ ఇస్తం
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):**

"సంకనాకనీకి పిలిసినవా.. రా చూసుకుందామని" అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "మనోళ్ల ఇంటికి వస్తామని చెప్పిర్రు.. మనోళ్లే వెళ్లి చింతపండు చేశారు" అంటూ కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు వీపు పగలగొడితే కొట్టాడని అంటున్నారని ఎద్దేవా చేశారు. "మా వాళ్లు ఎవరి జోలికి పోరు..మా జోలికి వస్తే చింతపండైతది" అని హెచ్చరించారు. శాంతి భద్రతల సమస్య వస్తదనే ముందే సరిదిద్దమని పోలీసులకు ఆదేశాలిచ్చానని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహేశ్ గౌడ్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2004, 2009లలో రెండు సార్లు కాంగ్రెస్ గెలిచిందని ఆ తరవాత 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి పది సవంత్సరాలు పాలించదన్నారు. మరో ఐదు సంవ్సరాలు కాంగ్రెస్ అధికారంలోనే ఉంటుందని గర్వంగా చెబుతున్నానని తెలిపారు. 2029 పార్లమెంట్ ఎన్నికల్లో 15 పార్లమెంట్ స్థానాలను తెలంగాణ నుండి గెలిపించుకుంటామని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసినప్పుడే కాంగ్రెస్ కార్యకర్తలు ఫైనల్స్ గెలిచినట్టు అని చెప్పారు. మహేశ్ గౌడ్ సౌమ్యుడని, కానీ ఆయన వెనక తాను ఉన్నానని రేవంత్ రెడ్డి తెలిపారు. త్వరలో కార్యకర్తల ఎన్నికలున్నాయని అది తాను చేయాల్సిన పని అన్నారు. ఇప్పుడు ఆ పని మహేశ్ గౌడ్ కు రావడం ఆయన అదృష్టమని వ్యాఖ్యానించారు. మహేశ్ గౌడ్ పై నమ్మకం ఉందని, కాంగ్రెస్ ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేస్తాడని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసేవరకు నిద్రపోమని అన్నారు. రాబోయే మూడు నాలుగు నెలల్లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. భద్రాద్రి రాముల వారి సాక్షిగా ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తానని చెప్పి.. 18వేల కోట్ల రూపాయాలను 23 లక్షల మంది ఖాతాల్లో వేసి రుణమాఫీ చేశానని అన్నారు. ప్రతి రైతుకు మాఫీ చేశామన్నారు. ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తే హరీష్ రావు

మిగతా 2 లో

# నిన్ను లిల్లీపుట్ అనలేనా..?

## రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు ఫైర్

- నీ మెడలు వంచి సగం రుణమాఫీ నేను చేయించా
- మిగతా సగం చేసే దాకా వదిలిపెట్ట!
- 31వేల కోట్ల రుణాలుంటే 17 వేల కోట్లు చేసావ్
- నీ వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నరు
- రుణమాఫీపై అడగటానికి కొండారెడ్డిపల్లి పోదామా..?
- నీ మాటలకు అబద్దమే ఆత్మహత్య చేసుకుంటది
- ఎత్తు గురించి మాట్లాడుతవ్..
- ఉద్యమంతో మరింత ఎత్తుకు ఎదిగా
- నిన్ను లిల్లీపుట్ అనలేనా..? సన్నాసి అనలేనా..?
- రెండు సార్లు గెలుస్తరా.? అంత సీన్ లేదు
- రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ లో 5ఏళ్ల లోపే పోయారు
- ఫోర్త్ సిటీ ఎక్కడిది.. అక్కడ రియల్ ఎస్టేట్ కుట్ర!
- సీఎం వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):**

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న సన్నాసి ఎక్కడ దాక్కున్నాడని రేవంత్ రెడ్డి అంటున్నాడు. "ఎక్కడికి పోలేదు నీ గుండెల్లో దాక్కున్న.. నీ గుండెల్లో నిద్ర పోతున్నా" అంటూ వ్యాఖ్యానించారు. నీకు నిద్ర పట్టకుండా రుణమాఫీ గురించి అనుక్షణం గుర్తు చేస్తూ "నీ మెడలు వంచి సగం రుణమాఫీ చేసేదాకా వెంటపడ్డా రేవంత్ రెడ్డి" అని అన్నారు. మిగతా సగం చేసేదాకా కూడా వెంటపడుతూనే ఉంటానని అన్నారు. రాష్ట్రంలో 42 లక్షల మందికి రుణమాఫీ అయ్యే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. యాదాద్రి దేవుని దగ్గరకు వెళ్లి కూడా నిన్ను ఎక్స్ పోజ్ చేశానని అన్నారు. సీఎం రెండు లక్షల పైన రుణం ఉన్న వాళ్లు వెంటనే కట్టండి, మరు క్షణమే మాఫీ చేస్తానని అంటున్నాడని చెప్పారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

మిగతా 2 లో

# ఆ సన్నాసి ఎవరు..?

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటి చుట్టూ తిరిగిందెవరు?
- కాంగ్రెస్ కండువాలు కప్పిన సన్నాసి ఎవరు...?
- నీతిమాలిన రాజకీయాలెందుకు..?
- అడ్డగోలు హామీలు..
- కల్లబొల్లి మాటలు
- కాంగ్రెస్ తీరుపై కేటీఆర్ ఆగ్రహం

తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15): కాంగ్రెస్ పార్టీ తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు చేసిన కామెంట్స్ కు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టు తిరిగి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పిన సన్నాసి ఎవడు అంటూ మండిపడ్డారు. సిగ్గులేకుండా ఇంత నీతిమాలిన రాజకీయాలు ఎందుకు అంటూ ప్రశ్నించారు. పార్టీలో చేర్చుకోవడం ఎందుకు.? ఆ తర్వాత పదవులు పోతాయన్న భయంతో నాటకాలు చేయడం ఎందుకు అంటూ నిలదీశారు. అతి తెలివితో హైకోర్టును మోసం చేద్దామనుకుంటున్నారనీ, కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు లాజిక్ ప్రకారం చిట్టినాయుడు కూడా ఇంకా టీడీపీలోనే ఉన్నాడా లేక కాంగ్రెస్ లో ఉన్నాడా అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దేశంలో మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఒక్కో స్టేట్ లో ఒక్కోలా ఉందని కేటీఆర్ విమర్శించారు. కర్నాటకలో అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మూడోసారి పాల ధర పెంచిందని

మిగతా 2 లో

# ఫేక్ గాళ్లకు నోటీసులు

- "తెలంగాణం" పత్రికలో వచ్చినట్టుగా ఫేక్ క్లిప్స్
- తప్పుడు రాతలతో జనాన్ని తప్పదోవ పట్టించే కుట్ర
- ప్రజల్లో విశ్వాసం చురగొన్న "తెలంగాణం"
- పత్రికను టార్గెట్ చేసిన కేటుగాళ్లు
- తెలంగాణం కథనాలపై జనంలో నమ్మకం
- సంచలన కథనాలతో ప్రభుత్వానికి ముచ్చెమటలు
- ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం
- "తెలంగాణం" పత్రిక వార్తలతో ప్రభుత్వంలో భయం
- తప్పును తప్పించుకునేందుకు తప్పుడు కథనాలు
- సోషల్ మీడియాలో ఫేక్ పేపర్ క్లిప్స్ సృష్టిస్తున్న వైనం
- ఫేక్ పేపర్ క్లిప్స్ పోస్టు చేసినవారిపై చర్యలకు సిద్ధం
- త్వరలోనే నోటీసులు
- పంపనున్న "తెలంగాణం" యాజమాన్యం

**తెలంగాణం, బ్యూరో (సెప్టెంబర్ 15):**

'తెలంగాణం' పత్రిక అంటేనే తెలంగాణ సమాజంలో బలమైన నమ్మకం ఏర్పడింది. తెలంగాణ గొంతుకకు నిదర్శనంగా నిలిచింది. నిత్యం ప్రజా సమస్యలను చూపిస్తూ, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తూ అనేక సంచలన కథనాలను ప్రజలు ముందుకు తీసుకొస్తోంది. "తెలంగాణం" పత్రిక పురుడు పోసుకున్న ఏడాదిలోనే ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. కొడంగల్ లో నిరుపేదల భూములపై అక్కడి ప్రజల బాధలు చూపించింది. రైతుబంధుపై గళమెత్తింది. రైతులు, చేనేత కార్మికులు, ఆటోడ్రైవర్ల

మిగతా 2 లో

కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా..!

3 లో

సీఎం రేవంత్ ఇంటి దగ్గర బ్యాగ్ కలకలం

3 లో

మంత్రి ఉత్తమ్ కాన్వాయ్ ఢీకొని వ్యక్తి మృతి

2 లో

# అరెకపూడి గాంధీ ఏపార్టీ ఎమ్మెల్యే?




"ఎవరు తెలివి తేటలు చూపిస్తున్నారో ప్రత్యక్షంగా కనపడుతుంది! నేను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనని అరికెపూడి గాంధీ స్వయంగా చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అంశాల విషయంలో మీరు తలదూరుస్తున్నట్టు మేం తలదూర్చం. మీరు మీ పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలను పరిష్కరించుకోవాలి. మీరు మా పార్టీపై నెట్టడం చూస్తుంటే ప్రజలు అందరూ గమనిస్తున్నారు. లేని అంశాన్ని ముందుకు తీసుకు వెలుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ రాష్ట్రంలో ఉన్న వాళ్లంతా తెలంగాణ ప్రజలు.. తెలంగాణ వాళ్లే. అందరినీ గౌరవిస్తాం. ప్రత్యేకించి రాజకీయాలు చూడటం లేదు." ఇవి మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు. అరెకపూడి బీఆర్ఎస్ అంటూ ఆయన చెప్పకొచ్చారు.

"నిన్న మొన్న వాడొకడు, వీడొకడు మోపయ్యిర్రు. వాళ్లో, వీళ్లో.. వాళ్ల చెంచాగాళ్లో మా కార్యకర్తల మీద కేసులు పెట్టడానికి, దాడులు చేయడానికో ప్రయత్నం చేస్తుర్రు. మన ఇంటికి వస్తామని చెప్పిర్రు. కానీ మనోళ్లే వాళ్ల ఇంటికి పోయిర్రు. చింతపండు అయినంక చెబుతున్నరు. మా ఇంటికి వచ్చి తన్నిర్రు అని. సంకనాకనీకె పిలవాల్నా.. రా చూసుకుందామని." ఈ మాటలన్నది సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసింది తమ కార్యకర్తలేనని స్పష్టం చేశారు. అంటే అరెకపూడి గాంధీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడనే కదా దాని అర్థం.

# తెలంగాణ బిడ్డలు డాక్టర్లు కావొద్దా?

- మెడికల్ సీట్ల కేటాయింపులో స్థానిక విద్యార్థులకు అన్యాయం
- వేరే రాష్ట్రాల వారికి ప్రాధాన్యం కల్పించేలా జీవో 33
- మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి పిలుపు.. అరెస్టులు

**తెలంగాణం , స్టేట్ బ్యూరో, (సెప్టెంబర్ 15) :**

వైద్య విద్యలో స్థానికతను నిర్ణయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 33ను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్వీ మినిస్టర్స్ క్వార్టర్స్ కి పిలుపునిచ్చింది. జీవో 33ని రద్దు చేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన

మిగతా 2 లో

# ఖైరతాబాద్ గణేషుడి దగ్గర తొక్కిసలాట

- పలువురు భక్తులకు స్వల్ప గాయాలు
- క్యూలైన్ల ఏర్పాట్లపై భక్తుల ఆగ్రహం

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):** ఖైరతాబాద్ మహాగణపతి దగ్గర తొక్కిసలాట జరిగింది. ఆదివారం కావడంతో గణపయ్యను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అయితే పోలీసులు సరైన క్యూలైన్లు ఏర్పాటు చేయకపోవడంతో క్యూలైన్లు అదుపు తప్పాయి. దీంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. దీంతో మహిళలు, చిన్నపిల్లలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్యూలైన్ల ఏర్పాటుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దాడి చేసింది మావోళ్లే..!

మొదటిపేజీ తరువాయి

రాజీనామా చేస్తానన్నాడని..ఆ సన్నాసి ఎక్కడ దాక్కున్నాడంటూ మండిపడ్డారు. 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు ఆపై మొత్తాన్ని కడితే వారికి రుణమాఫీ చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

సన్నవడ్లకు భోనస్ ఇస్తామని చెప్పినం...రాబోయే రోజుల్లో రూ.500 భోనస్ ఇస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. మొదటి సంవత్సరంలోనే 65వేల ఉద్యోగాలిచ్చామని అన్నారు. దేశంలో మొదటి సంవత్సరంలో ఏ రాష్ట్రం కూడా అన్ని ఉద్యోగాలు ఇవ్వలేదని మేమే ఇచ్చామని గర్వంగా చెబుతున్నానన్నారు. నిరుద్యోగులకు నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం దీక్ష పూనిందని.. ఇందుకోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. 2028లో ఒలింపిక్స్ లో దేశం తరపున బంగారు పథకాలు సాధించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ముచ్చెర్లలో ఫోర్త్ సిటీ..ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం, పార్టీ కార్యక్రమాలను జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలంటే పూర్తి సమయాన్ని కేటాయించే పార్టీ అధ్యక్షుడు ఉండాలని అధిష్టానాన్ని కోరామని చెప్పారు

# నిన్ను లిల్లీపుట్ అనలేనా..?

మొదటిపేజీ తరువాయి

నాగేశ్వర రావు తొందర పడి కట్టకండి.. మళ్లీ మాఫీ అవ్వలేదంటారు. నేను చెప్పినప్పుడే కట్టండని అంటున్నాడని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రూ.2లక్షల పైన ఉన్న రుణాన్ని కట్టిన రైతులకు కూడా మాఫీ కాలేదని హరీష్ రావు ఆధారాలతో బయటపెట్టారు. మరుక్షణమే రుణమాఫీ చేస్తానన్న రేవంత్ వీళ్లకు ఎప్పుడు చేస్తాడో చెప్పాలన్నారు. దుర్మార్గ నిబంధనల వల్ల రైతు సురేందర్ రెడ్డి ప్రాణాలు తీసుకున్నాడన్నారు. రుణమాఫీ పూర్తి చేశానని మాట్లాడావు... దేవుళ్ళ మీద ఓట్లు పెట్టినవ్, అబద్ధాలు చెప్పినవ్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రుణమాఫీ అయిందని నిరూపిస్తావా? ఎక్కడికి పోదామంటూ సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు. “కొండారెడ్డిపల్లి చౌరస్తాకి పోదామా..లేదా మా సిద్దిపేట వెంకటాపురం పోదామా'' అని అడిగారు. వెంకటాపురం గ్రామంలో 122 మందికి అయితే 82 మందికి రుణమాఫీ కాలేదని విమర్శించారు. నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావ్... సురేందర్ రెడ్డి అనే రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారని ప్రశ్నించారు. రేవంత్ ఫెయిల్యూర్ కావడం వల్లే ఆత్మహత్య జరిగిందన్నారు. రూ.31,000 కోట్ల రుణాలు ఉంటే.. రూ. 17,000 కోట్లు చేసావ్.. సగం కూడా కాలేదని చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని అంటున్నాడని..ఏం మాట నిలబెట్టుకున్నావ్ సన్నాసి అని నేను అనలేనా..? అంటూ మండిపడ్డారు. మాట తప్పిన సన్నాసి.. మోసం చేసిన సన్నాసి అని 100 సార్లు అనగలుగుతా అని వ్యాఖ్యానించారు. కానీ నాకు సంస్కారం ఉంది..నాలుగు రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా? అని ప్రశ్నించారు. నాలుగు వేలు పెన్షన్ ఇస్తానని ఓట్లు వేయించుకున్న సన్నాసివి నువ్వు కాదా?, రూ.2500 ఇస్తానని అక్క, చెల్లమ్మలను మోసం చేసిన సన్నాసివి నువ్వు కాదా? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇస్తానని మోసం చేసిన సన్నాసివి నువ్వు కాదా? ఏడాది లోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోలను మోసం చేసిన సన్నాసివి నువ్వు కాదా? అంటూ వరుస ప్రశ్నలతో సీఎంను నిలదీశారు. స్కూళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నానని చెబుతున్నాడని..అంతకుముందు స్కూళ్లకు కేసీఆర్ గ్రాంట్ ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు స్కూళ్లకు గ్రాంట్ బంద్ పెట్టి కరెంట్ ఉచితంగా ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇప్పుడే ఉచిత కరెంట్ వచ్చినట్టు రేవంత్ బిల్డప్ ఇస్తున్నాడని అన్నారు. రేవంత్ అబద్ధాలను ఈ ఒక్కరోజు మాట్లాడినవి చూస్తేనే అర్థం అవుతుందన్నారు. రుణమాఫీ కాలేదు అయిపోయిందని అబద్ధం చెప్పాడన్నారు. టీచర్ల ట్రాన్స్ ఫర్ లు 2018లో అయ్యాయని, కానీ 18 ఏళ్ల క్రితం అయ్యాయి ఇప్పటి వరకు కాలేదని రేవంత్ అబద్ధం చెప్పాడని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రీజనల్ రింగ్ రోడ్డు సాంక్షన్ అయితే అది తనహయాంలోనే అయిందని చెప్పుకున్నాడని చెప్పారు. రేవంత్ రెడ్డి మాట్లాడే అబద్ధాలు చూసి అబద్ధం హుస్సేన్ సాగర్లో దూకి సచ్చిపోయేది.. అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెండు రకాల వరదలతో ప్రజలు తిప్పలు పడుతున్నారని, ఒకటి వర్షాలతో వచ్చిన వరద అయితే, రెండు చిల్లర ముఖ్యమంత్రి అబద్ధాల వరద అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలతో వచ్చిన బురదను కడుక్కోగలుగుతున్నం... కానీ ముఖ్యమంత్రి నోటి నుంచి వస్తున్న మురుగు బురదను మాత్రం కడగలేకపోతున్నామని అన్నారు. మోరీల కంపును మించి పోయింది ముఖ్యమంత్రి నోటి కంపు.. అంటూ మండిపడ్డారు. ప్రభుత్వంలో ఉన్నాననే సోయి లేదు.. ముఖ్యమంత్రి కుర్చీ మీద కూర్చొన్నా అనే ఇంగితం లేదని అన్నారు.

తనకు గాకున్నా తన కుర్చీకన్నా మర్యాద ఇవ్వమని మొన్నే ఎక్కడో అన్నారని, మర్యాద ఎట్లాగు పోగొట్టుకున్నవ్.. కుర్చీ మర్యాదను కూడా కాలరాసినవ్...అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ భాషలోనే జవాబు ఇవ్వడం నిమిషం పని... కానీ ఆ భాష మాట్లాడటానికి నాకు విజ్ఞత అడ్డు వస్తోందన్నారు. పదే పదే నా పొడుగును గురించి దుర్భాషలాడుతవ్... అవును నేను పొడుగేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం మరింత ఎత్తుకు చేర్చిందని చెప్పారు. రేవంత్ బుద్ధి కురుచ... ఆయన చరిత్ర కురుచ అంటూ మండిపడ్డారు. రేవంత్ కురుచ తనం వల్ల, కల్గిన ఆత్మనూన్యత వల్ల పదే పదే నా పొడుగు గురించి మాట్లాడుతున్నావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవును నేను తాటి చెట్టంత ఎదిగిన... నువ్వు వెంపలి చెట్టంత కూడా ఎదగలేదని ఎద్దేవా చేశారు. లిల్లీపుట్ అని నేను అనలేనా. సన్నాసి అని నేను అనలేనా.. నా ఎత్తు ఎంత ఉంటే ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికీ 20 సార్లు నా ఎత్తు గురించి మాట్లాడావని ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఎత్తు గురించి ఆలోచించడం మానేసి.. రైతుల గురించి ఆలోచించాలని సూచించారు. రుణమాఫీ చెయ్యలేదని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడంటూ మండిపడ్డారు. అన్నీ పగటి కలలు.. రెండు సార్లు గెలుస్తారట అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు అంత సీన్ లేదని రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే 5 ఏళ్ల లోపు ప్రభుత్వాలు పోయాయని అన్నారు. అసలు ఫోర్త్ సిటీ ఎక్కడిదని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ కృషి చేసి రూ.1,500 కోట్లు ఖర్చు పెట్టి 12వేల ఎకరాలు సేకరించారన్నారు. అక్కడ రియల్ ఎస్టేట్ చేసే ప్రయత్నం చేస్తున్నరని, వంట అంతా అయ్యాక వడ్డించేందుకు వచ్చావని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూములు వాపస్ అన్నావు... అయితే ఫార్మా సిటీ పెట్టు లేదంటే భూములు ఇవ్వు... ఈ డ్రామా ఏమిటని నిలదీశారు.

# ఆ సన్నాసి ఎవరు..?

మొదటిపేజీ తరువాయి

గుర్తు చేశారు. ఓవైపు స్కాంలు చేసుకుంటూ స్కీంలను ఎత్తేస్తోందని విరుచుకుపడ్డారు. అటూ హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా గంజాయి అమ్మడానికి పర్మిషన్ కావాలని అర్జీ పెట్టుకుందని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు, ఆరు గ్యారెంటీలు అనే డ్రామాలతో రోజులు గడుపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అన్ని అడ్డగోలు హామీలు, కల్లబొల్లి మాటలే ఉన్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# తెలంగాణ బిడ్డలు డాక్టర్లు కావొద్దా?

మొదటిపేజీ తరువాయి

మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బయల్దేరిన బీఆర్ఎస్వీ నాయకులు, విద్యార్థులను సైతం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్య సీట్ల కేటాయింపులో ముందుచూపు లేకుండా ఆలోచించడం వల్ల వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని బీఆర్ఎస్వీ స్టేట్ ప్రెసిడెంట్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలోని ప్రైవేట్ మెడడికల్ కాలేజీలు, డీమ్డ్ యూనివర్సటీలకు దరఖాస్తు చేసుకోవడంలో 50 శాతం కన్వీనర్ కోటాలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగుతుందని ఆయన ఆరోపించారు.

పేద, మధ్య తరగతి విద్యార్థులను వైద్యవిద్యకు దూరం చేసే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. తెలంగాణ బిడ్డల కోసం కొట్లాడి రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని.. విద్య విషయంలో తెలంగాణ బిడ్డలకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్వీ ఎట్టి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. జీవో 33 ద్వారా కన్వీనర్ కోటాలో తెలంగాణ బిడ్డలకు దక్కాల్సిన మెడికల్ సీట్లు డబ్బులకు వేరే ప్రాంతం వారికి అమ్ముకునేందుకు రాష్ట్రప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ బిడ్డలను నాన్ లోకల్స్ గా మార్చి.. వేరే రాష్ట్రాల విద్యార్థులకు మెడికల్ సీట్ల కేటాయింపులో పెద్ద పీట వేసే జీవో నెంబర్ 33ని వెంటనే రద్దు చేయాలని గెల్లు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మినిస్టర్స్ క్వార్టర్స్‌ను ముట్టడించిన వారిలో తుంగ బాలు, శిగ వెంకటేష్, జంగయ్య, దశరథ్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితర విద్యార్థి నాయకులు ఉన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లిలో ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీక్షంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డితో పాటు పలువురు కలిశారు.

# అరికపూడి ఇంటి వద్ద భారీ భద్రత

**శంబీపూర్ లో గణపతి పూజకు హరీశ్ రావు**

**మోహరించిన 200 మంది పోలీసులు**

**ఇబ్బంది పడుతున్న స్థానికులు**

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):** ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఇంటి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది పోలీస్ సిబ్బంది శేర్ లింగంపల్లిలోని ఆయన ఇంటిచుట్టూ ప్రహారా కాశారు. ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనారోగ్యం బారినపడి కోలుకున్న సీనియర్ నేత నాగం జనార్దన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మరోవైపు మాజీ మంత్రి హరీష్‌రావు కొంతమంది బీఆర్ఎస్ నాయకులతో శంబీపూర్ లో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నిర్వహించిన గణపతి పూజకు హాజరయ్యారు. ఈ క్రమంలో హరీష్ రావు, కేటీఆర్ అరికపూడి ఇంటికి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు భావించారు. మరోవైపు బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా వచ్చే అవకాశం ఉందని పోలీసులు అప్రమత్తమై బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే పోలీసుల మోహరింపుతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. వచ్చీ పోయే వారిని పోలీసులు ఆపడం, ప్రశ్నించడం వారికి తలనొప్పిగా మారింది. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై అరికపూడి గాంధీ ఆయన అనుచరులతో వెళ్లి దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజు కౌశిక్ రెడ్డి గాంధీ ఇంటికి వెళ్లడానికి సిద్ధమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యర్తలకు, నాయకులకు పిలుపునివ్వడంతో పోలీసులు వారిని హౌస్ అరెస్ట్ చేశారు. గతంలో గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ పీఏసీ ఛైర్మన్ అంశం ఆ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉండటంతో మాటమారుస్తున్నారు. గాంధీ బీఆర్ఎస్ సభ్యుడే అని కామెంట్లు చేస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు మరోసారి ఆయన ఇంటివైపు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భారీ భద్రతను కల్పించడంపై విమర్శలు వస్తున్నాయి.

# ఫేక్ గాళ్లకు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

ఆత్మహత్యలపై ప్రభుత్వాన్ని నిలదీసింది. ఏ మీడియా, ఏ పత్రిక చేయని సాహసాలు ఎన్నో చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సొంత ఊరిలో జరిగిన దారుణాలను ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా సాక్షాధారాలతో సహా బయటపెట్టింది. ఇలా ఎన్నో సంచనాలకు కేరాఫ్ గా మారిన “తెలంగాణం“ పత్రిక అంటేనే తెలంగాణ సమాజం ఆదరిస్తోంది. ప్రజల గొంతుగా నిలుస్తోందని నమ్మకం కలిగింది. తెలంగాణ బ్రాండ్ గా నిలబడింది.

తెలంగాణం పత్రిక కథనాలకు ప్రజల్లో వస్తున్న ఆదరణతో కొంత మంది కేటుగాళ్లు మోపయ్యారు. న్యూస్ లైన్ తెలుగు/తెలంగాణం పత్రికలో వచ్చినట్లుగా కొన్ని తప్పుడు రాతలతో ఫేక్ పేపర్ క్లిప్స్ తయారు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తోంది. సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తోంది. ఒకటి కాదు, రెండు కాదు ఇప్పటికే చాలా వార్తలను తమకు అనుకూలంగా మార్చుకొని ఫేక్ పేపర్ క్లిప్స్ తయారు చేయించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో “న్యూస్ లైన్ తెలుగు/తెలంగాణం'' పత్రిక సీఈవో, ఎడిటర్ జర్నలిస్టు శంకర్ పై హత్యాయత్నం జరిగింది. పక్కా ప్లాన్ వేసి దాడి చేసే చంపేందుకు కుట్రలు చేశారు. దీనికి సంబంధించి వీడియోలతో సహా బయటపెట్టాం. కానీ కొందరు ఫేక్ గాళ్లు దీన్ని తప్పుగా చూపించే ప్రయత్నం చేశారు. ఫేక్ పేపర్ క్లిప్స్ ను సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఫేక్ వార్తలను తెలంగాణ సమాజం తిరస్కరించి, వాళ్లను ఛిదరించుకుంది.

అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఫేక్ పేపర్ క్లిప్స్ సృష్టించారు. తెలంగాణం పత్రిక రాయని కథనాలను రాసినట్లుగా తయారు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ తర్వాత కూడా అనేక వార్తలను తప్పుగా చిత్రీకరించారు. ఫేక్ వార్తలపై న్యాయస్థానాలు చీవాట్లు పెడుతున్నా, మొట్టికాయలు వేస్తున్నా ఆ సోషల్ మీడియా ఫ్లాట్ ఫాంలు మాత్రం మారడం లేదు. కుక్క తోక వంకరా అన్నట్లుగా తమ వంకర బుద్ధి చూపిస్తూనే ఉన్నాయి. కొత్తగా మళ్లీ ఓ 'ఫేక్ వార్తను సృష్టించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ “కేటీఆర్ వార్నింగ్..అజ్ఞాతంలోకి బాల్క సుమన్“ అంటూ ఓ తప్పుడు వార్తను సృష్టించారు. దీనికి సంబంధించిన ఫేక్ ఫేపర్ క్లిప్స్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన ట్విట్టర్ అకౌంట్లలో పోస్టు చేశారు. ఇలాంటి ఫేక్ వార్తలపై ఇప్పటి వరకు “న్యూస్ లైన్ తెలుగు/తెలంగాణం“ యాజమాన్యం పెద్దగా పట్టించుకోలేదు. అయితే “తొండ ముదిరి ఊసరవెల్లి“గా మారుతుందన్నట్లుగా ఫేక్ గాళ్లు ఎక్కువగా అవుతుండటంతో చర్యలకు సిద్ధం అవుతోంది. ఫేక్ వార్తలతో యావత్ తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించే కుట్రను అడ్డుకునేందుకు చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు సంప్రదింపులు మొదలుపెట్టింది. ఫేక్ వార్తలు సృష్టించినవారికి “న్యూస్ లైన్ తెలుగు/తెలంగాణం“ నోటీసులు ఇవ్వనుంది.

## మళ్లీ రావయ్యా.. మా వరాల గణపయ్యా!

న్యూస్ లైన్ తెలుగు, తెలంగాణం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జనం ఘనంగా ముగిసింది. న్యూస్ లైన్ సీఈవో జర్నలిస్ట్ శంకర్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం నిర్వహిచిన స్వామివారి లడ్డూ వేలంపాట ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. న్యూస్ లైన్ ఉద్యోగి వేణు వేలంపాటలో నవరాత్రులు స్వామివారి చేతిలో పూజలందుకున్న లడ్డూను సొంతం చేసుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో న్యూస్ లైన్ సిబ్బంది భజనలు, పాటలతో గణనాథుడికి వీడ్కోలు పలికారు.

- తెలంగాణం, హైదరాబాద్, (సెప్టెంబర్ 15):



# మంత్రి ఉత్తమ్ కాన్వాయ్ ఢీకొని వ్యక్తి మృతి

**గరిడేపల్లి శివారులో ఘటన**

**రోడ్డుపై మృతుడి బంధువుల ధర్నా**

**తెలంగాణం, గరిడేపల్లి (సెప్టెంబర్ 15):** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాన్వాయ్ లోని ఓ వెహికల్ ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి శివారులోని తహశీల్దార్ ఆఫీస్ దగ్గరలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వెంకటాపురం గ్రామానికి చెందిన కీసర జీడయ్య (42) అనే వ్యక్తి బైక్ పై వెళ్తుండగా మంత్రి కాన్వాయ్ ఢీ కొట్టింది. కొద్ది దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో జీడయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి బంధువులు

ఆందోళనకు దిగారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా, రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ డిమాండ్ చేశారు. మృతుడు నిరు పేదకుటుంబానికి చెందిన వ్యక్తి అని, ప్రభుత్వం, మంత్రి ఆదుకోవాలని కోరారు.

# ఖైరతాబాద్ గణేష్ వరల్డ్ ఫేమస్

**మహాగణపతికి హరీష్ రావు పూజలు**

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):** ఖైరతాబాద్ మహాగణపతిని మాజీ మంత్రి హరీష్ రావు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైరతాబాద్ గణపతికి ప్రపంచంలోనే ఓ ప్రత్యేకత ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గణపతిని తయారు చేసిన ఘనత ఖైరతాబాద్ కు దక్కుతుందన్నారు. 70 ఏళ్లుగా ఇంత భారీ స్థాయిలో గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారంటే ఉత్సవ కమిటీని అభినందించారు.

రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అకాల వర్షాలు, వరదలు రావడంతో ప్రజలు బాధ పడుతున్నారని, ఈ విఘ్నేశ్వరుడు రాష్ట్రప్రజలకు విఘ్నాలు తొలగించి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో 9 ఏళ్లు గణేశ్ ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకున్నామన్నారు. అదే పద్ధతిలో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని అన్నారు. అందరం కలిసి గొప్పగా జరుపుకునే సంస్కృతి భారతీయులకు ఉందని, ఆ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బాలగంగాధర్ తిలక్ దేశ ప్రజలందరినీ ఒకేతాటిపైకి తీసుకొచ్చేందుకు వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారని అన్నారు. ఈ ఉత్సవాలు స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపించాయని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ సంస్కృతిని కొనసాగిద్దామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# సీఎం రేవంత్ ఇంటి దగ్గర బ్యాగ్ కలకలం

**అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది**

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):** సీఎం రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర ఓ బ్యాగ్ కలకలం సృష్టించింది. మధ్యాహ్నం సమయంలో అనుమానాస్పదంగా ఓ బ్యాగ్ కనిపించడంతో సెక్యూరిటీ సిబ్బంది అలర్ట్ అయ్యింది. చీఫ్ సెక్యూరిటీ వింగ్ అధికారులు ఇంటిలెజెన్స్ అధికారులకు సమాచారం అందజేశారు. అక్కడికి చేరుకనున ఇంటెలిజెన్స్ డిపార్టుమెంట్ అధికారులు బ్యాగ్ ను స్వాధీనం చేసుకున్నారు. వేరే ప్రాంతానికి తీసుకెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. బ్యాగ్ లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ బ్యాగ్ ఎవరు పెట్టారు అనే దానిపై సెక్యూరిటీ డిపార్టుమెంట్ విచారణ జరుపుతోంది. మరోవైపు సీఎం ఇంటి దగ్గర బ్యాగ్ కలకలం సృష్టించడంతో అధికారులు సెక్యూరిటీని మరింత టైట్ చేశారు. అటూ వైపు వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# కొడంగల్ ఫార్మా సిటీకి వ్యతిరేకంగా

**కొనసాగుతున్న రైతుల నిరసన దీక్ష**

**తెలంగాణం, కొడంగల్ (సెప్టెంబర్ 15):** నియోజకవర్గంలో ఫార్మా సిటీకి వ్యతిరేకంగా రోజురోజుకీ నిరసనలు ఉధృతమవుతున్నాయి. దుద్యాల మండలానికి చెందిన వివిధ గ్రామాల రైతులు చేపట్టిన నిరసన ఆదివారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. పచ్చని పొలాలలో విషం చిమ్మే ఫార్మా తమకొద్దంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులు. అభివృద్ధి పేరుతో తమ భూములను లాక్కోవడాన్ని వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. తమ భూములపై పెత్తనం చేయాలని చూస్తే సహించేది లేదని తెగేసి చెబుతున్నారు. ప్రాణం పోయినా భూములు ఇచ్చేది లేదని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, ఆర్బీ తాండా, పులిచర్ల కుంట తాండా, ఈర్లపల్లితాండా గ్రామాల రైతులు ఈ నిరసన దీక్షలో పాల్గొంటున్నారు.

# సమయానికి అందని జీతాలు

**ఆలస్యంతో ఆందోళనకు గురవుతున్న..**

**గురుకుల ఉద్యోగులు!**

TELANGANA MINORITIES
RESIDENTIAL EDUCATIONAL
INSTITUTIONS SOCIETY (TMREIS

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):** ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల ఉద్యోగులకు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెలా రెండో, మూడో వారాల్లో గురుకుల ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాలు వేస్తోంది. ప్రతి నెలా జీతాలు ఆలస్యం కావడంతో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ అందరికి ఒకటో తేదీనే వేతనాలు అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది కానీ, తమకు సగం నెల అయిపోయినా జీతాలు ఇవ్వడం లేదు అంటూ గురుకుల ఉద్యోగులు వాపోతున్నారు.

# అక్రమ కేసులపై మహిళల ఆగ్రహం

**దళితులపై కులం పేరుతో దూషణలు, దాడులు**

**పోలీసులు సైతం అగ్రవర్ణాలకే వత్తాసు పలుకుతున్నారని ఆరోపణ**

**అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం**

**తెలంగాణం, వింజమూరు (సెప్టెంబర్ 15):** అక్రమంగా తమ కుటుంబ సభ్యులపై కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్న పోలీసులపై వింజమూరు గ్రామ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆదివారం మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అంతేగాక తమకు జరుగుతున్న అన్యాయంపై ఆయనకు వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ 12న రాత్రి ఓ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న పలువురు దళితులను అదే గ్రామానికి చెందిన కొంతమంది కులం పేరుతో దూషించాడంతో వివాదం రాజుకుంది. ఇరు వర్గాల మధ్య ఘర్షణపూరిత వాతావరణం చోటుచేసుకోగా.. దళితులపై కర్రలతో దాడులు చేశారని మహిళలు వాపోతున్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంతో దళిత యువకులపై, వారికి మద్దతు తెలిపిన వారిపై మొత్తం 17 మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అక్రమంగా జైలుకు పంపారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండా అధికార పార్టీ నాయకులు చెప్పిందే వేదంగా ప్రవర్తిస్తున్నారని మహిళలు ఆరోపించారు. ఇదిలా ఉంటే, వింజమూరు గ్రామానికి చెందిన నూనె సంతోష, పందుల తిరుపతమ్మపై పలువురు వ్యక్తులు బీరు సీసాలతో, కర్రలతో దాడి చేసి చంపుతామని వెంబడించి నానా బూతులు తిట్టి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. దళితులను కులం పేరుతో అవమానించి, మహిళలపై దాడి చేసిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ వారు అధికార పార్టీకి చెందిన వారి ఫిర్యాదులను మాత్రమే పరిగణలోకి తీసుకొని, కాంగ్రెస్ పార్టీ కాని వారి ఫిర్యాదులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇదేమని ప్రశ్నిస్తే సీఐ నవీన్ కుమార్, ఎస్సై యాదయ్యలు బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కాంగ్రెస్ ఏజెంట్లుగా పని చేస్తూ అమాయకులైన యువకులపై, ఇతర పార్టీ నాయకులపై రాజకీయ పరమైన, ఉద్దేశపూర్వకమైన, కక్షలు పెంచుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని మహిళలు అన్నారు. వింజమూరు గ్రామానికి చెందిన ఓ మాజీ ఎంపీటీసీ సూచనలతోనే ఎమ్మెల్యే గ్రామ యువకులను తీవ్ర హింసలకు గురి చేస్తున్నారని వారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, ఎస్పీ కార్యాలయాన్నీ ముట్టడించి, మానవ హక్కుల కమిషన్ ని ఆశ్రయిస్తామని వారు అన్నారు.

# దిగొచ్చిన అధికారులు!

**ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనానికి ఏర్పాట్లు**

**నిమజ్జనం చేయకూడదంటూ..**

**అంతకుముందు ఫ్లెక్సీలు, బారికేడ్లు!**

**గణేశ్ ఉత్సవ సమితి ఆగ్రహం**

**సాయంత్రానికి తొలగించిన అధికారులు**

**తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15):** గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనతో అధికారులు దిగొచ్చారు. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం చేయకూడదని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బారికేడ్లు తొలగించారు. గణపతుల నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేశారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై గణపతుల నిమజ్జనానికి ఆంక్షలు విధిస్తూ ఫ్లెక్సీలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆదివారం గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు హుస్సేన్‌సాగర్ వద్ద నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రమంలో ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బారికేడ్లను తొలగించారు. భక్తులతో కొన్ని విగ్రహాలు నిమజ్జనం చేయించారు. ఇవాళ సాయంత్రానికి ట్యాంక్‌బండ్‌పై నిజ్జనానికి ఏర్పాట్లు చేయకపోతే సోమవారం నగర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. కాసేపటికి అక్కడి చేరుకున్న పోలీసులు భాగ్యనగర్ ఉత్సవ సమితి తొలగించిన బారికేడ్లను మళ్లీ ఏర్పాటు చేయించారు. నిమజ్జనం కోసం అక్కడికి వచ్చిన భక్తులను మరో దగ్గరకు పంపించారు. కానీ, గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనతో ఎట్టకేలకు దిగొచ్చిన అధికారులు.. ట్యాంక్‌బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతించి ఏర్పాట్లు చేశారు.

# నాగం జనార్ధన్ రెడ్డికి కేటీఆర్ పరామర్శ

**కొద్దిరోజులుగా అనారోగ్యంతో నాగం ఇబ్బందులు**

**నాగం ఇంటికి వెళ్లిన కేటీఆర్**

తెలంగాణం, హైదరాబాద్ (సెప్టెంబర్ 15): బీఆర్ఎస్ సీనియర్ నేత నాగం జనార్దన్ రెడ్డిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగం జనర్ధాన్ రెడ్డి ఇటీవల హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని నాగం జనార్ధన్ రెడ్డి నివాసానికి కేటీఆర్ వెళ్లారు. ఆయనను కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు కూడా అక్కడి వెళ్లారు.

# రెచ్చిపోతున్న వీధి కుక్కలు

**నలుగురిని కరిచిన కుక్కలు**

**బాధితుల్లో ఇద్దరు చిన్నారులు**

**తెలంగాణం, మంథని (సెప్టెంబర్ 15):** పెద్దపల్లి జిల్లా మంథని మండల పరిధిలోని స్వర్ణపల్లి, వెంటాపూర్ గ్రామాల్లో వీధి కుక్కలు రెచ్చిపోయాయి. ఈ రెండు గ్రామాల్లోని వీధి కుక్కలు నలుగురిపై దాడి చేసిన ఘటనలు ఆదివారం చోటు చేసుకుంది. స్వర్ణపల్లిలో ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారులపై కుక్కలు దాడి చేయడంతో మానస(5), వేదాన్ష్(3) చిన్నారులు గాయపడ్డారు. వెంటనే వారిని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు వెంటాపూర్ గ్రామంలో గడ్డం మల్లేశ్, అతని కూతురిపై కుక్కలు దాడి చేశాయి. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రోజురోజుకు వీధి కుక్కల దాడిలో గాయపడిన వారి సంఖ్య అంతకంతకు పెరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు సంఘటనలు చోటు చేసుకున్నా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల బాధలతో వీధుల్లో తిరగాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు వచ్చాయని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన వీధి కుక్కల నుంచి తమను రక్షించాలని కోరుతున్నారు.

# సీఎం పదవికి రాజీనామా..!

**నిర్దోషిగా తేలే వరకు సీఎం కుర్చీలో కూర్చోను**

**ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ శపథం..!**

**2 రోజుల్లోగా కార్యాచరణ**

**త్వరలో కొత్త ముఖ్యమంత్రి**

**తెలంగాణం, ఢిల్లీ (సెప్టెంబర్ 15):** ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తాను నిర్దోషిగా తేలే వరకు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోనంటూ శపథం చేశారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ అగ్నిపరీక్షకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తన భవిష్యత్‌ను ఓటర్లే నిర్ణయిస్తారు. ప్రతి ఇంటి, ప్రతి వీధికి వెళ్తానన్నారు. లిక్కర్ కేసులో తనను ప్రజలు నిర్దోషి అని నమ్మితేనే ఓట్లు వేయాలని కోరారు. ప్రజలు ఇచ్చే తీర్పు తర్వాత సీఎం కుర్చీలో కూర్చుంటానని ప్రకటించారు. త్వరలోనే ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిని ప్రకటిస్తానని కేజ్రీవాల్ తెలిపారు. తనతో పాటు సిసోడియా కూడా సీఎం పదవిలో ఉండమని క్లారిటీ ఇచ్చారు. ఆప్ పార్టీని చీల్చేందుకు బీజేపీ కుట్ర పన్నిందని, దీనిలో భాగంగానే తమను జైలుకు పంపిందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే ఇన్నాళ్లు రాజీనామా చేయలేదన్నారు. జైలు నుంచి ప్రభుత్వాన్ని ఎందుకు నడపకూడదని సుప్రీం కోర్టే ప్రశ్నించిందన్నారు. ఆప్ నాయకులు సత్యేందర్ జైన్, అమానుతల్లా ఖాన్ ఇంకా జైల్లోనే ఉన్నారని అన్నారు. త్వరలోనే వాళ్లు కూడా నిర్దోషులుగా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని బలహీనపరుస్తున్న, విభజిస్తున్న శక్తులపై పోరాటం ఆగదన్నారు. మహారాష్ట్ర ఎన్నికలతో పాటే నవంబర్ లో ఢిల్లీలో కూడా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్‌లో కొత్త వ్యాధి కలకలం

**ఆందోళనకు గురిచేస్తున్న పెరుగుతున్న కేసులు**

**తెలంగాణం, కరీంనగర్ (సెప్టెంబర్ 15):** కొత్త కొత్త వ్యాధులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే మంకీపాక్స్ వైరస్ దేశవ్యాప్తంగా భయాందోళనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా కరీంనగర్ జిల్లాలో మరో వ్యాధి కలకలం రేపుతోంది. ఈ వ్యాధి మొదట దురదతో మొదలై క్రమంగా గాయంగా మారుతుండటంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే అక్కడ వందల కేసులు నమోదుకావడం గమనార్హం. ఈ సెల్యూలైటిస్ వ్యాధి సాధారణ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్‌గా వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ వ్యాధి తీవ్రతతో ప్రమాదకరంగా మారుతున్నది. ఈ చర్మ వ్యాధి ఎక్కువగా కాళ్లపై ప్రభావం చూపుతుంది. నిర్లక్ష్యం వహిస్తే శరీర భాగాలకు సోకే ప్రమాదం ఉందని అంటున్నారు. సెల్యూలైటిస్ వ్యాధి ఎక్కువగా వర్షాకాలంలో వస్తుందని, ఏటా పదుల సంఖ్యలో ఉండే ఈ వ్యాధి బాధితులు ఈసారి వందల్లో ఉన్నారు.

# ఆర్జీ 3 సివిల్ ఇంజనీర్‌కి ఘన సన్మానం

## చేసిన లైన్స్ క్లబ్ సభ్యులు

**తెలంగాణం, రామగిరి (సెప్టెంబర్.15):** ఆదివారం సెంటనరీ కాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సివిల్ ఇంజనీర్ ఆర్జీ3 డి ఎస్ సి గా విధులు నిర్వహిస్తున్న నందమూరి రామకృష్ణని వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే ఇప్పుడు మేకిన్ ఇండియాగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. దానిలో ఇంజనీర్ల పాత్ర చాలా పెద్దది అని సంక్షేమ సాంఘిక రవాణా ప్రాజెక్టులు ప్రతి దానిలో ఇంజనీర్ పాత్ర ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, లైన్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి, కాటం సత్యం, క్లబ్బు కోశాధికారి కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్, గుండం రవి, సాగర్, మధు సంజీవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చర్చనీయాంశంగా ప్రజాప్రతినిధుల సంబురాలు

## అడ్డు తొలగిందనేనా!?
## ఆరా తీస్తున్న ఇంటలిజెన్స్
## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తుమ్మేటి అభిమానులు

**తెలంగాణం, హుజురాబాద్ (సెప్టెంబర్ 15) :** పేద ప్రజల పక్షాన అన్యాయాలను, అక్రమాలను ఎదిరించి అండగా నిలిచే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి అకస్మాత్తుగా గుండెపోటుతో నిన్న మృతి చెందడంతో అక్రమార్కులైన కొందరు ప్రజాప్రతినిధులు నిన్న మందుతో విందు చేసుకోవడం హుజురాబాద్ నియోజకవర్గంలనే కాక జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మేక వన్నె పులిలాగా మృతి చెందిన సమ్మిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించినట్లుగా నటించి ఆ అనంతరం అనుచరులతో మందు తాగుతూ చిందులు వేయడం వారి గోముఖ వ్యాగ్రాన్ని తలపించింది. తుమ్మేటి సమ్మిరెడ్డి ఒక ప్రజాప్రతినిధియే కాక నికార్స్ అయిన నాయకుడు కూడా. జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లంతకుంట వంటివి ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, ప్రభుత్వ ప్రజల ధనాన్ని కొల్లగొడుతూ వెంచర్లు పెట్టిన కొందరు ప్రజాప్రతినిధులను, ఘరానా మోసగాళ్లను వ్యతిరేకించాడు. అలాంటి తుమ్మేటి భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయ సాధన కోసం అక్రమార్కులపై పోరాడేందుకు తన అనుచరులు ఉన్నారన్న విషయాన్ని మరిచి కొందరు ప్రజాప్రతినిధులు ఆయన మృతి చెందిన అనంతరం మందుతో విందులు చేసుకొని సంబరాలు జరుపుకోవడం వారి అల్ప సంతోషానికి నిదర్శనంగా నిలుస్తుంది. అంతేగాక తుమ్మేటి ఏఏ అన్యాయాల అక్రమాలపై పోరాడుతు మృతి చెందాడో వాటిని తాము కొనసాగిస్తామని ఆయన వారసులు (రాజకీయ) బాహాటంగా చెప్పకపోయినా అనుచరుల ద్వారా సంకేతాలు ఇస్తున్నారు. నిన్న తుమ్మేటి మృతి సందర్భంగా సంబరాలు జరుపుకున్న ప్రజాపతినిధుల పూర్తి వివరాలను ఇంటెలిజెన్స్ అధికారులు ఇప్పటికే ఆరా తీసి పేర్లతో సహా రాష్ట్ర ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులకు నివేదించినట్లుగా తెలిసింది. ఇప్పటికైనా అవినీతి అక్రమాలకు పాల్పడే ప్రజాప్రతినిధులు సంబరాలు జరుపుకోవడం మానీ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆలోచన చేసి మారాలని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

## ఎస్ఐ సిరిసిల్ల అశోక్

**తెలంగాణం, రుద్రంగి (సెప్టెంబర్ 15):** గణేష్ నిమజ్జనం ప్రశాంతత వాతవారణంలో జరుపుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ఎస్ఐ సిరిసిల్ల అశోక్ మీడియా సమావేశంలో తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ వినాయకుని శోభయాత్రలో డీజే సౌండ్, బాక్స్ లను ఉపయోగించరాదని, ఎవరైన ఉపయోగిస్తే సౌండ్ బాక్స్ లు సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే శోభాన యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు వ్యవహరించాలని అన్నారు. విద్యుత్ తీగలను వచ్చిపోయే వాహనాలను గ్రహించాలని, శోభానయాత్రలో అశ్లీల నృత్యాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే వాఖ్యాలు గాని పాటలు గాని ప్రదర్శించరాదన్నారు. శోభానయాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేదమని, నిమజ్జన సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా నిమజ్జన కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఎవరైన ఈ సూచనలు పాటించనట్లైతే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే

**తెలంగాణం, పటాన్‌చెరు (సెప్టెంబర్ 15) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భారతి నగర్, రామచంద్రపురం, అమీన్పూర్ మున్సిపాలిటీ, పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామాల పరిధిలో ఏర్పాటుచేసిన వివిధ వినాయక మండపాలను ఆదివారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ రేషన్ దందా

తెలంగాణం, జయశంకర్ భూపాలపల్లి
(సెప్టెంబర్ 15)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్రావు మండలం రుద్రారం గ్రామంలో రేషన్ బియ్యం దందా ఆగడం లేదు. రేషన్ షాప్ ముందే దళారులు బయట ఇస్తున్నారు. పేద ప్రజలపొట్టనింపేందుకు ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నాయి. అయితే రేషన్ షాపులో అందించే బియ్యం దొడ్డు రకం కావడంతో అక్రమ వ్యాపారులు, దళారులు పేదల దగ్గర ఎక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. సివిల్ సప్లయ్, సివిల్ పోలీస్ అధికారులు అక్రమ దందాను అడ్డుకున్నప్పటికి బియ్యం దందా ఆగడం లేదు. రేషన్‌బియ్యం అక్రమదందా మూడు పువ్వులు. ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. అక్రమ వ్యాపారులకు కొందరు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. రోజు జిల్లా నుండి రెండు, మూడు లారీలు జిల్లా సరిహద్దులు దాటి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నట్టు సమాచారం. రేషన్ షాపుల వద్ద ఉచితంగా పొందిన బియ్యాన్ని పేదల వద్ద కిలోకు రూ.10 నుండి రూ.15 వ్యాపారులు లబ్దిదారుల నుండి కొనుగోలు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక వ్యక్తులను నియమించుకున్నారు. ప్రతి రోజు ఉదయం వేళల్లో ఆటోల్లో వస్తూ ఇంటింటికి తిరుగుతూ బియ్యం ఉన్నాయా? అమ్ముతారా అంటూ పేదల వద్ద బియ్యం కొనుగోలు చేస్తున్నారు. పేదలు సైతం డబ్బు ఆశకు అమ్ముకుంటున్నారు. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని ఒకచోట స్టోర్ చేసుకుని రాత్రివేళలో లారీలు, డీసీఎంల ద్వారా జిల్లా సరిహద్దులు దాటించి పక్క రాష్ట్రాలైన . మహారాష్ట్రలకు తరలిస్తున్నారు.

### అక్రమార్కులకు అధికారుల అండదండలు

రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు దళారులు, వ్యాపారులకు సహకరిస్తున్నారా అంటే దాదాపు అవుననే సమాధానమే వినిపిస్తోంది. బడా అక్రమ వ్యాపారులకు పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు మెండుగా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతీ నెల వారి కమిషన్ అందగానే గమ్మున ఉంటున్నట్టు సమాచారం. పేదల బియ్యం పక్కదారి పట్టకుండా రక్షించాల్సిన అధికారులే డబ్బు ఆశకు భక్షిస్తుంటే ఎలా అంటూ కొందరు అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిజాయితీగా పనిచేస్తూ అక్రమ రేషన్ దందాను అరికట్టాలని, ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# వినాయక చవితి వేడుకల్లో పుస్తకాల పంపిణీ

## దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం

**తెలంగాణం, నూగూరు వెంకటాపురం (సెప్టెంబర్ 15):** వాజేడు మండలం కొంగల గ్రామంలో వినాయకచవితి యూత్ ప్రతి ఏటా వినాయక చవితి పండుగ సందర్భంగా అందరి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది అన్నదాన కార్యక్రమంతో పాటు చదువుకునే పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. కొంగల యూత్ కమిటీ సభ్యుడు కురసం అనిల్ సహకారంతో అన్నదానం వితరణ చేశారు. ప్రతిరోజు రాత్రిపూట ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తుచేస్తూ భజన, చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్రమాలతో స్థానిక ప్రజలను రంజింప చేస్తున్నారు. వినాయక యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితికి స్థానిక ప్రజలు సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని దశాబ్ది కాలానికి పైగా చేస్తున్నామని భవిష్యత్తులో సైతం అందరి సహకారంతోకొనసాగిస్తామని సహకరించిన ప్రతి ఒక్కరికి యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పొడెం సురేష్, తాటి రవి, అనిల్, ప్రవీణ్, అజయ్, పండు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కుల పంపిణి

**తెలంగాణం, రుద్రంగి (సెప్టెంబర్15):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామానికి చెందిన 14 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ. 3 లక్షల 25 వేల విలువ గల చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి ఆద్వర్యంలో ఆదివారం ఇంటింటికి తిరిగి పంపిణి చేసారు. ఈ చెక్కులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి సహకరించిన బాల్కొండ నియోజకవర్గ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఉచిత బీమా

## హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు

**తెలంగాణం, నూగూరు వెంకటాపురం (సెప్టెంబర్ 15):** దేశవ్యాప్తంగా ఉన్న 70 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పథకం వర్తించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీజేపీ వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేసి, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో వెనుకబడిన ప్రజలకు అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మోడీ పథకాలు మన దేశ ప్రజలను ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ములుగు జిల్లాలో బీజేపీ పటిష్టంగా ఉందని అన్నారు. 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల రూపాయల వరకు వర్తిస్తుందని అన్నారు. వృద్ధాప్య స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా ఆరోగ్య మెరుగు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు మట్టి రమేష్, మండల నాయకులు, రామెల్ల రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కోకిల శ్రీను, మండల ఉపాధ్యక్షులు చిట్టెం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక పూజలు చేసిన పుట్ట మధుకర్

**తెలంగాణం, మంథని (సెప్టెంబర్ 15):** మంథని పట్టణంలోనీ గాంధీ చౌక్, పోచమ్మ వాడ, సావిత్రిబాయి పూలే ( డబుల్ బెడ్ రూమ్) కాలనీ, శ్రీరామ కాలనీ, ఎరుకల గూడెం, అంబేద్కర్ నగర్ లో కొలువుతీరిన పలు గణనాధులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకున్నారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా, సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ప్రజలు మండప నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారినీ శాలువాలతోసత్కరించారు.

# ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి లక్ష్మారెడ్డి

## కల్మషం లేని మనస్సు కల్గిన గొప్ప నాయకుడు
## లక్ష్మారెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తా
## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**తెలంగాణం, మంథని (సెప్టెంబర్ 15):** నిత్యం ప్రజల కోసం తపించి, సేవలు అందించి ప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప వ్యక్తి స్వర్గీయ బండం లక్ష్మారెడ్డి అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ స్వర్గీయ బండం లక్ష్మారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మహాదేవ్‌పూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష్మారెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండం లక్ష్మారెడ్డి లాంటి నాయకుడు ఎక్కడా దొరుకదని అన్నారు. ఈనాడు సైతం గ్రామస్తులు బంధం లక్ష్మారెడ్డిని హృదయాల్లో దాచుకున్నారని అన్నారు. తొమ్మిదేండ్ల పాటు అధికార పార్టీలో ఉన్నాడని, ఏనాడు ఆయన ముఖంలో కోసం, ఆవేశం చూడలేదన్నారు. తొమ్మిదేండ్లు ఆయనతో నడిచిన తాను అనేక విషయాలను నేర్చుకున్నానని అన్నారు. లక్ష్మారెడ్డి విగ్రహం ఏర్పాటు కోసం గ్రామస్తులంతా సమిష్టిగా ఎంతో కృషి చేశారని, ప్రజల సహకారంతోనే ఈనాడు విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. లక్ష్మారెడ్డి గురించి తెలుసుకోవడం, ఆయన ఆశయాలు, ఆయన స్ఫూర్తిని బావితరాలకు అందించాలనే ఆలోచనతోనే విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. లక్ష్మారెడ్డి కుటుంబానికి అండగా నిలిచి ఏ అవకాశం వచ్చినా వారిని గొప్పస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తానని అన్నారు.

# ఫార్మేషన్ రోడ్డు పనులు పూర్తి

**తెలంగాణం, మునగాల (సెప్టెంబర్ 15):** మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి రాకపోకలు సాగించేందుకు ప్రధాన అడ్డంకిగా మారిన తాడువాయి గుర్రప్ప వాగు బ్రిడ్జి ఫార్మేషన్ రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే చొరవతో నేడు తాడువాయి గుర్రప్ప వాగు బ్రిడ్జి నందు ఫార్మేషన్ రోడ్డు పనులు పూర్తయ్యాయని మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. ఆదివారం రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్న ప్రాంతాన్ని వారు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఇటీవల కాలంలో భారీ వర్షాలకు వరద నీటి ప్రవాహానికి గురప్ప వాగు పొంగి పొర్లడంతో తాడువాయి, వెంకట్రామపురం, నేలమర్రి గ్రామాల ప్రజల రాకపోకలు బంద్ అయ్యాయని తెలిపారు. వెంటనే తాము ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అధికార యంత్రాంగానికి, సదరు కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేసి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో తీర్మానం చేసి మాట నిలబెట్టుకోవాలి

**గోపి రజక**

**తెలంగాణం వికారాబాద్ (సెప్టెంబర్ 15) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధి లోని అన్నారంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ జిల్లా సంయుక్త కార్యదర్శి సి.వెంకటయ్య అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన ఎస్సీ రిజర్వేషన్ అవగాహన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడారు. రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అన్నారు. నాడు రేవంత్ రెడ్డి 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడటం చాలా సంతోషకరమైన విషయం. కానీ నేడు వారే ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కావున తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి అన్న మాటను నిలబెట్టుకోవాలని కోరారు. అదేవిధంగ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కలలను సాకారం చేయాలని అన్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి సి.వెంకటయ్య మాట్లాడుతూ అన్నారంలో బట్టలు ఉతకడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుంది. కావున అందుబాటులో ధోభీ ఘాట్, కమ్యూనిటీ హాల్ కు ఎకర భూమి కేటాయించి నిధులు మంజూరు చేసి నిర్మించాలని సీఎంని కోరారు. కోడంగల్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండల కేంద్రంలో ఆధునిక ధోభీ ఘాట్లతో పాటు, చాకలి ఐలమ్మ ఆత్మగౌరవ భవనాలు నిర్మాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిస్ రాములు, గడ్డమీది రాములు,సందుల వెంకటయ్య,కథాంశాన్ని,పెద్ద వెంకటయ్య, శ్రీనివాస్, కె.ఎల్లప్ప, చిన్న వెంకటప్ప, గడ్డం కాశప్ప, మేస్త్రి బందెప్ప, ఇందిరమ్మ, కె.ఆశప్ప, కె. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ సభ్యత నమోదు ప్రారంభం

**చేసిన మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్**

**తెలంగాణం, మంథని (సెప్టెంబర్ 15):** మంథని మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశ అభివృద్ధికై వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీకి ప్రతి ఒక్కరూ మద్దతు ఇస్తూ, బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని 8800002024 మిస్డ్ కాల్ ఇచ్చి మీ సభ్యత్వాన్ని నమోదు చేసుకొని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిదురాల మధుకర్ రెడ్డి, మండల నాయకులు అరె ఓదెలు, రేపాక శంకర్, బోసెల్లి మౌనిక , ఎలుక సదానందం, చంద్ పాషా, తోటపల్లి లక్ష్మణ్, బూడిద విష్ణు, మనుగు కొమురయ్య, జెట్టి శంకర్, విద్యాసాగర్ రెడ్డి, స్వరూప, పావని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్నేశ్వరుని పూజలు చేసిన లకావత్ రాందన్ నాయక్

**తెలంగాణం, తిరుమలగిరి (సెప్టెంబర్ 15) :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో మాలిపురం ఎక్స్‌రోడ్ పద్మశాలి కాలనీలో లకావత్ రాందన్ నాయక్ ఇంటివద్ద ఏర్పాటుచేసిన వినాయక మండలంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు లకవత్ రాందన్ నాయక్ రజిత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆ విఘ్నేశ్వరుడు అన్ని విఘ్నాలు తొలగించి ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నామని తెలిపారు. ఉత్సాహ కమిటీ సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారని అన్నారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థప్రసాద్ ఇచ్చి ఆశీర్వదించారు.

## గణేష్ శోభాయాత్ర, నిమజ్జనంలో నిర్లక్ష్యం వద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**తెలంగాణం, జయశంకర్ భూపాలపల్లి (సెప్టెంబర్ 15):** జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పల్లె, పట్టణాల్లో భక్తి పారవశ్యంతో ఆది దేవుడిని పూజించారు. నవరాత్రి ఉత్సవాలు ముగియనుండడంతో సోమ, మంగళవారం జిల్లాలో వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు జరగనున్నాయి. జిల్లా నలుమూలల నుంచే కాక వరంగల్, ములుగు వంటి దూర ప్రాంతాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం నిమజ్జన పర్యవేక్షణ ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటా కాళేశ్వరం వద్ద నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన ఉత్సవాలను ఆనందంగా ముగించేలా అధికారులకు, పోలీసులకు సహకరించాలని సూచించారు. పర్యవేక్షణకు జిల్లా అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. తగు జాగ్రత్తలు పాటిస్తే గణనాధుని నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవచ్చని పేర్కొన్నారు. విగ్రహాలను యంత్రాంగం నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిమజ్జన శోభాయాత్రలో గణనాధులను తీసుకెళ్లే వాహనాల డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలి. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అనుభవజ్ఞులైన డ్రైవర్లను ఎంచుకుని వారికి తగిన సూచనలివ్వాలి. డ్రైవర్ మద్యం, మత్తు పానీయాలు, పదార్థాలకు దూరంగా ఉండాలి. డ్రైవర్ పక్కన, వాహనం ముందు భాగంలో ఎవరినీ కూర్చోనివ్వకూడదు. అలాగే, ప్రతిమ వద్ద ఎక్కువ మంది ఉండకుండా చూసుకోవాలి. రహదారులపై గుంతలు, విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసే క్రేన్లు, తదితర వాటి సమీపంలోకి వెళ్లకూడదు. పోలీసులు, నిమజ్జనం చేసే సదరు నిర్వాహకుల హెచ్చరికలు కాదని భక్తులు నీటిలోకి దిగేందుకు ప్రయత్నం చేయొద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లలోకి దిగకూడదు. విగ్రహాలను ఘాట్ల వద్దకు కాకుండా వేరేచోట్లకు తీసుకెళ్లొద్దు. గుంపులుగా, పిల్లలతో రావద్దని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో నిమజ్జన పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా బాధిత రైతులకు మోసం

**హడావుడిగా ఇంటర్ కాలేజ్, ఐటీఐ శాంక్షన్**

**తెలంగాణం, వికారాబాద్ (సెప్టెంబర్ 15) :** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని హకీంపేట అనే గ్రామానికి ఆదివారం సీఎం ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఇంటర్ కాలేజ్, ఐటీఐను శాంక్షన్ చేశారు. హడావిడిగా మండల కేంద్రమైన దుద్యాలకు కాకుండా హకీంపేట్ అనే గ్రామానికి శాంక్షన్ చేయడానికి కారణం ఫార్మా బాధిత రైతులను మోసం చేయడంలో భాగంగానే చూస్తున్నామని బీఆర్ఎస్ యూత్ దుద్యాల మండల అధ్యక్షులు బోగమోని సురేష్ రాజ్ అన్నారు. అభివృద్ధికి మేము ఎక్కడ అడ్డం కాదు, కానీ ఫార్మా పేరుతో ఈ ప్రాంత ప్రజల భూములు లాక్కుంటూ భవిష్యత్తులో ఈ ప్రాంతంలో పశుపక్షాదులతో పాటు మనుషుల ఆరోగ్యాలతో చెలగాటమాడడం కాదా ఈ ఫార్మాను తీసుకురావడం అని ప్రశ్నించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తున్న అనడం ఈ సీఎం అజ్ఞానానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. మా ప్రాంతంలో అభివృద్ధి పేరుతో ఫార్మన్ తీసుకువస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు అని హెచ్చరించారు.

## మహా రుద్రాభిషేకం మహిమాన్వితం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తెలంగాణం, హుజూర్‌నగర్ (సెప్టెంబర్ 15) :** లోక కల్యాణార్థం అక్టోబర్ 27 హుజూర్‌నగర్‌లో నిర్వహించే మహా రుద్రాభిషేకం ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా మహా రుద్రాభిషేకం కరపత్రాలు, వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగ సాదువుల ఆద్వర్యంలో, మట్టితో తయారు చేసిన శివ లింగానికి మహా రుద్రాభిషేకం, మహాభస్మాభిషేకం, లక్ష రుద్రాక్షల అభిషేకాలు నిర్వహించే కార్యక్రమం హుజూర్‌నగర్ లో చేపట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాహా రుద్రాభిషేకం నిర్వాహకులు గజ్జి ప్రభాకర్, ఓరుగంటి నాగేశ్వర్ రావు కీత మల్లికార్జున్, గుండా శ్రీను,కన్నెగుండ్ల అశోక్, కీతా సుధాకర్, ఎడ్ల విజయ్,కరపత్రాల దాతలు శ్రీకరి ట్రెడర్స్ చిట్యాల అమర్నాథ్ రెడ్డి, గుండా ఫణి కుమారి పాల్గొన్నారు.

## తెలంగాణా సాయుధ పోరట వార్షికోత్సవాలు

**తెలంగాణం, రామకృష్ణాపూర్ (సెప్టెంబరు 15) :** మంచిర్యాల జిల్లా ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం రామకృష్ణాపూర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఉదయం సీపీఐ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ముఖ్య కూడళ్లు రామలయం, సూపర్ బజార్ బీ జోన్ సెంటర్ , రాజీవ్ చౌక్ రైల్వే స్టేషన్, ఆర్ కే ఒన్ స్తూపం వద్దగల జెండాలను అవిష్కరించారు. ఈ సంధర్బంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ మట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణా సాయుధ పోరాటానికి సీపీఐ నాయకులు రావి నారాయణరెడ్డి ముగ్దూం మొహినోద్దీన్ శైక్ బందగి ఆరుట్ల కమలాదేవి చాకలి అయిలమ్మ లాంటి వాళ్ళ నాయకత్వం వహించారని తెలిపారు. వీరు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి 3000 గ్రామాలను విముక్తి చెసి పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని అన్నారు. ఈ పోరాటం లో 4500 మంది కమ్యూనిస్టు యోధుల అమరులు అయినారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి పౌల్, నక్క వెంకట స్వామి, పెరిక సంపత్ సీపీఐ నాయకులు అన్నం శ్రీనివాస్ గమస మల్లేష్, మామిడి గోపీ, ఎగుడా మొండి, ఎడ్ల గంగారాం, ఎమ్ డి షకీర్, ఇరవేని రవీందర్ , రాంపెల్లి రాజన్న, శఠగోపం కిష్టయ్య, సురమల్ల వినయ్, కరూకురి రాయ లింగు తదితరులు పాల్గోన్నారు.

## గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా చేయాలి

**మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి**

**తెలంగాణం, రామకృష్ణాపూర్ (సెప్టెంబరు 15) :** మంచిర్యాల జిల్లా మందమర్రి సర్కిల్ పరిదిలో జరుగు గణపతి నిమజ్జనం సందర్భంగా మందమర్రి సీఐ, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి నియమాలు కచ్చితంగా పాటించాలని అన్నారు. అధిక సౌండ్ నిచ్చే డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు. విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించకూడదని అన్నారు. ఈ విషయాన్నీ ఉత్సవకమిటీ నిర్వాహకులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మత స్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడంవంటివి చేయరాదన్నారు. కనులపండుగగా జరుగు గణేష్ నిమజ్జన యాత్రను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరపాలని ఎవరు కూడా ఇతర భక్తులకు కానీ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదని ఆయన తెలిపారు. ప్రతి విగ్రహం నిమజ్జనం వీలైనంత త్వరగా బయలుదేరాలని, వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్లకూడదని తెలిపారు. ఊరేగింపు సమయంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలి. ప్రజలు శాంతియుతంగా గణేష్ నిమజ్జన శోభయాత్రను జరుపుకునేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన గణేష్ నిమజ్జనం రూట్లో సి.సి కెమెరాల ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని ఈ సి.సి టివిలు 24×7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటయని తెలిపారు. గణేష్ నిమర్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## ప్రారంభానికి ముందే ధ్వంసం అయిన రోడ్డు

**ఓవర్ లోడ్ వాహనాలతో ప్రమాదాలు పట్టించుకోని అధికారులు**

**తెలంగాణం,హన్మకొండ (సెప్టెంబర్ 15):** కరీంనగర్ హనుమకొండ జాతీయ రహదారిపై వెళ్లే ఓవర్ లోడ్ వాహనాలను పోలీసులు పట్టించుకోవడం లేదని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట నుంచి ఎలుకతుర్తి వరకు వేస్తున్న రోడ్డు ప్రారంభానికి ముందే ధ్వంసమై ప్రాణాల మీదికి తెచ్చే పరిస్తితి వచ్చిందని ప్రయాణికులు భయపడుతున్నారని ఆయన వెల్లడించారు. కరీంనగర్ హనుమకొండ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన మట్టిని భారీ వాహనాలతో రోడ్డుపై తరలిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ వాహనాలు నడిపే డ్రైవర్లు మితిమీరిన వేగంతో మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నారని ఆరోపించారు. వారికి పోలీసులు కూడా ఎలాంటి డ్రంక్& డ్రైవ్ టెస్టులు నిర్వహించకపోవడం, ఓవర్ లోడ్‌తో మట్టిని తీసుకెళ్లడం వల్ల మట్టి పేడ్డలు రోడ్లపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై అwధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోడం వల్ల గతంలో పలు మార్లు ప్రమాదాలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పటికైనా తక్షణమే ఇలాంటి వాహనాలపై ఆర్టీవో అధికారులు పోలీసులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలోనే ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసి వాహనాలను అడ్డుకుంటామని ఆదరి శ్రీనివాస్ హెచ్చరించారు.

## ఆపదలో ఆదుకున్న గ్రామస్థులు

**నివాసం కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం**

**తెలంగాణం,హన్మకొండ (సెప్టెంబర్ 15):** హనుమకొండ జిల్లా శాయంపేట మండల పరిధిలోని సూర్య నాయక్ తండా కు చెందిన జరుపుల బాలు ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నేలమట్టమయింది. ఇల్లు కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాలు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. వెంటనే మాజీ సర్పంచ్ భూక్య రమేష్ దాతల సహాయం కోరారు. దీనికి వెంటనే స్పందించిన గూగులోతు శంకర్ రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. వీరితో పాటు లింగు నాయక్ రూ.4000, గ్రామంలోని యువకులు, ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఆర్థిక సహాయం అందించారు. మొత్తం రూ.25000 కాగా.. ఆ డబ్బును జర్పుల బాలుకు పెద్దమనుషుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు వసురం, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రెడ్డి నాయక్, సుమన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడ్యా రవీందర్, జై, మాలోతు భాష, సునీల్ తదితరులు పాల్గొన్నారు. నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం చేయడం గర్వించదగ్గ విషయమని భూక్య రమేష్ అన్నారు.

# ఫణిగిరి స్టేజి వద్దఘోర రోడ్డు ప్రమాదం

తెలంగాణ తిరుమలగిరి (సెప్టెంబర్ 15) :

సూర్యాపేట జిల్లా నాగారం మండలం పనిగిరి స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సూర్యాపేట జనగామ హైవేపై లారీ బాలున్ని ఢీకొట్టడంతో నల్గొండకు చెందిన మహమ్మద్ అబూబ్ అక్తర్ (8) అక్కడికక్కడే మృతి చెందారు. సెలవుల్లో అమ్మమ్మ గ్రామ మైన పనిగిరి కి వచ్చి రోడ్డుపై షాపులో పాపడాలు కొనుక్కొని వెళ్తుండగా లారీ ఢీ కొట్టడంతో ఈ ధారుణం జరిగింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహా అన్నదాన కార్యక్రమం

**తెలంగాణం, పాలేరు(సెప్టెంబర్ 15):** ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుతూ మద్దికుంట్ల గోపాల్ రెడ్డి సరిత దంపతులు భక్తి శ్రద్ధలతో ఆదివారం గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలోని ఏలువారిగూడెం గ్రామంలోని బొడ్రాయి సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గోపాల్ రెడ్డి, సరిత దంపతులు కుటుంబంతో సహా పీటలపై కూర్చుని గ్రామ ప్రజలు పశు సంపద, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని పూజలు చేశారు. అనంతరం దొంగల ఉపేందర్ రెడ్డి, రేణుక దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నంద్యాల శ్యాం సుందర్ రెడ్డి, మద్దికుంట్ల రామిరెడ్డి, భువన సుందర రెడ్డి, ఆలియమ్మ, బావన్ రెడ్డి, రూప, భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుని సంతకం ఫోర్జరీ..?

**తెలంగాణం,హన్మకొండ (సెప్టెంబర్ 15):** హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామపంచాయతికి చెందిన జక్కుల చంద్రయ్య స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన 2015 మే 23 అనారోగ్యంతోమృతిచెందారు. తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న ముల్కనూర్ గ్రామపంచాయతీ నుండి చంద్రయ్య మృతి చెందినట్టు ధ్రువీకరణ పత్రం కూడా ఇచ్చింది. కానీ, భీమదేవరపల్లి మండల కేంద్రంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆస్తుల మార్పిడి కోసం 2017 సంవత్సరంలో జక్కుల చంద్రయ్య వచ్చి సంతకం పెట్టినట్టు పత్రాలు ఉన్నాయి. అయితే, చంద్రయ్య మృతికి సంబంధించిన డెత్ సర్టిఫికెట్ బయటకు రావడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. దీంతో



FORM No.6

GOVERNMENT OF TELANGANA - INDIA
OFFICE OF THE GRAM PANCHAYATHI, MULKANOOR.
MDL. BHEEMADEVARAPLLY, DIST. KARIMNAGAR.

DEATH CERTIFICATE

(Issued under section12/17 of the Registration of Births and Deaths Act 1969 and Rule 8/13 of the Andhra Pradesh Registration of Birth and Deaths Rules 1999)

This is to certify that the following information has been taken from the original record of Death, which is register for (Local Area): Mulkanoor of Mandal: Bheemadevarapalle of District: Karimnagar of State: Telangana INDIA

| | | |
|---|---|---|
| Name | : | JAKKULA CHANDRAIAH |
| Sex | : | MALE |
| Age | : | (95) |
| Date of Death | : | 23. 05. 2015 |
| Place of Death | : | MULKANOOR |
| Name of the Father/ Husband | : | JAKKULA YELLAIAH |
| Registration No. | : | (29) |
| Date of Registration | : | 04. 06. 2015 |
| Remarks | : | |
| Issued Date | : | 10. 06. 2015 |

Office Seal

Registrar of Birth & Deaths

ఆస్తుల కోసం చంద్రయ్య సంతకాన్ని ఫోర్జరీ చేయించారని గ్రామస్థులు అనుమానిస్తున్నారు.

# జ్యోతిష్య సమ్మేళనానికి శ్రవణ్ శాస్త్రికి ఆహ్వానం

**తెలంగాణం, నెక్కొండ (సెప్టెంబర్ 15):** తమిళనాడులోని తిరువన్నామలై లో ఈనెల 22న జరిగే అంతర్జాతీయ హిందూ దేవాలయాల ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రికి ఆహ్వానం అందించారు. రెండవ అంతర్జాతీయ హిందూ దేవాలయాలు, ఆధ్యాత్మిక జ్యోతిష్యుల, ఆధ్యాత్మిక జ్యోతిష్య శాఖాదిధిపతుల సమ్మేళనంలో దేశంలోని పలు ప్రాంతాల నుంచి వేద జ్యోతిష ,వాస్తు పండితులు హాజరవుతున్నారని తెలిపారు. వేద ఆధ్యాత్మిక జ్యోతిష విభాగంలో తనకు కూడా ఈ సమ్మేళనంలో పాల్గొనే అవకాశం దక్కడం సంతోషంగా ఉందని ఆదివారం స్థానిక విలేకరులకు సమక్షంలో తెలిపారు. ఇండియన్ స్పిరిచువల్ వేదిక్

ఆస్ట్రాలజికల్ అండ్ వాస్తు రీసర్చ్ సెంటర్, ఇంటర్నేషనల్ టెంపుల్స్ స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, నృసింహ ఉపాసకులు డాక్టర్ విశ్వనాథన్ నుంచి ఆహ్వానం అందినట్లు శ్రవణ్ శాస్త్రి తెలిపారు.

# గండ్లు పడిన చెరువుల పునరుద్ధరణ

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు త్వరలో సాగర్ నీళ్లు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**తెలంగాణం, హుజూర్‌నగర్ (సెప్టెంబర్ 15)**: ఇటీవల కురిసిన భారీవర్షాలకు నష్టపోయిన రైతుల పంట పొలాలను, తెగిన చెరువు కట్టలను గండ్లు పడిన కాలువలను నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రకృతి వైపరీత్యం అని ఈ విపత్తుకు రాష్ట్రానికి జరిగిన నష్టం 10,300 కోట్లు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నుంచి సహాయం కోరాము అని తెలిపారు. నష్టం వివరాలను కేంద్రానికి నివేదించినమని కేంద్రం సహాయం కోసం ఎదురు చూడకుండా నష్ట నివారణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భారీ నుండి అతి భారీగా కురిసిన వర్షాలతో ఖమ్మం, సూర్యాపేట జిల్లాలోని కోదాడ హుజుర్నగర్ ప్రాంతాలలో భారీ నష్టం సంభవించింది అని కాగితం రామచంద్రాపురం వద్ద గండి పడిన సాగర్ ఎడమ కాలువను నెల రోజుల్లో పునరుద్దరిస్తాం అని అన్నారు. హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలో బురుగ్గడ్డ నల్లచెరువు, చౌటపల్లి చెరువు, నాగుల చెరువు లతో పాటు కోదాడ నియోజకవర్గంలోని నారాయణ పురం చెరువులను పునరిద్దరిస్తాం అని అన్నారు. కోదాడ నియోజకవర్గ పరిధిలోని ఆర్లగూడెం గ్రామములోని రెడ్లకుంట మేజర్, హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కెనాల్ ల పునరుద్దరణ పనులను వేగవంతం చేస్తాం అని అన్నారు. వరదలతో నష్టపోయిన పంటలకు తగిన పరిహారం, ఇళ్ళు కూలిపోయిన వారికీ ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హుజూర్ నగర్ కోదాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండలస్థాయి, గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని విభాగాల అధికారులు, రైతులు,పార్టీ కార్యకర్తలు,ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**తెలంగాణం, చంద్రుగొండ(సెప్టెంబర్ 15):** బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని చంద్రుగొండ మండల బీజేపీ నాయకులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఆదివారం నాటికి పోకలగూడెం గ్రామంలో 100 సభ్యత్వాలు పూర్తయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రుగొండ మండలంలో 14 పంచాయతీల్లో మా మిత్రులు సహకరిస్థామని మాట ఇచ్చారని అతి త్వరలో వారిని కలుపుకొని ముందుకు సాగుతామని అన్నారు. 1996లో కొత్తగూడెం మండలం చిట్టి రామవరం తండాలో బీజేపీ పార్టీని అట్టహాసంగా స్వాగతించామని పేర్కొన్నారు. అప్పుడే కొత్తగూడెం గిరిజన మోర్చా అధ్యక్షులుగా పని చేశానని త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 14 పంచాయతీల్లో జనసేన, టీడీపీ పార్టీ నాయకులతో కలిసి చంద్రుగొండ మండలంలోగెలుపే లక్షంగా పనిచేస్తమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి అండగా బాల్య మిత్రులు

**తెలంగాణం, రుద్రంగి (సెప్టెంబర్ 15):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రనికి చెందిన పరంకుశం విట్టల్ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అది తెలుసుకొన్న అతనితో కలిసి చదువుకున్న 19851986 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు విట్టల్ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకొని మా బ్యాచ్ మిత్రులందరం సహాయం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గసికంటి నారాయణ, దర్శనం గంగధర్, గాజుల రమేష్, మాడిశెట్టి రాజేందర్, భూపతి, దుబ్బ చిన్నారెడ్డి పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షున్నికలిసిన లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్

తెలంగాణం, రామగుండం (సెప్టెంబర్ 15)

తెలంగాణ రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షులుగా గాంధీభవన్లో ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్, రామగుండం కాంగ్రెస్ మహిళ లీగల్ సెల్ చైర్పర్సన్ గడమల్ల వరలక్ష్మి. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గత 38 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేశారని అన్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు. టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో టీపీసీసీ లా, హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టీఐ డిపార్ట్మెంట్ సభ్యులందరు మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మరియునూతన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టిపిసిసి స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ & రామగుండం మహిళ లీగల్ సెల్ చైర్పర్సన్ గడమల్ల వరలక్ష్మి మర్యాదపూర్వకగా కలవటం జరింగింది.

# ఆర్టీఐ గ్రామ కన్వీనర్ నియామకం

తెలంగాణం, టేకుమట్ల, (సెప్టెంబర్ 15) :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ, గ్రామ కన్వీనర్ గా బీన వేని ఓదెలును నియమించినట్లు ఆర్టీఐ మండల అధ్యక్షుడు మార్క శరత్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం గా పని చేస్తుందని గ్రామీణ స్థాయిలో అవినీతి అధికారులను ప్రశ్నించే గొంతుకనై పని చేస్తానని అన్నారు. తనను ఎంపిక చేసిన మండల అధ్యక్షుడు శరత్ బాబుకు జిల్లా కమిటీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# విముక్తి కోసమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

తెలంగాణం, మునగాల(సెప్టెంబర్ 15)

భూమికోసం భుక్తి కోసం పీడత ప్రజల విముక్తి కోసం 1946నుంచి 1951 వరకు సాగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీ కివ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అధ్యక్షతన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభ జగన్నాధపురంలో జరిగింది. ఈ సందర్భంగా నాగర్జున రెడ్డి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నేడు జగన్నాధపురంలో నిర్వహిస్తున్న అమరవీరుల వారోత్సవ సభలో వారు మాట్లాడారు. భూస్వాములను, రజాకార్ల వెట్టిచాకిరీనీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యంతో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైనదని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములు పేదలు స్వాధీనం చేసుకున్నారని, 3000 గ్రామలలో స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయి అని తెలిపారు. ఆపోరాటంలో, దొడ్డికొమరయ్య, షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య, ముగ్ధుమ్ మోహిఉద్దీన్, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి వారు. ఈ మునగాల పరగణ ప్రాంతంలో సీమ గురువయ్య, కేశపోయిన ముత్తయ్య, ఉప్పల రామయ్య యంగలి పాపయ్య, గట్టు గోపాలకృష్ణ,నందయ్య, ముదిగొండ వీరయ్య, వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం వెంకటేశ్వరరావు, కే యాదగిరిరావు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

# యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

తెలంగాణం, వెల్గటూర్ (సెప్టెంబర్ 15) :

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వెల్గటూర్ మండలం మొక్కట్ రావు పేట గ్రామంలోని యువ సేన యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు యూత్ సభ్యులు ఆ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం వితరణ చేశారు. అనంతరం యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు అంత కలిసి అన్నదాన దాత అయిన మాజీ ఎంపీటీసీ మూగల సత్యం కు శాలువాతో సన్మానం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు , గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.